విలేకరులు కావలెను

మెదక్ టుడే తెలుగు దినపత్రిక,జ్వాల తెలుగు న్యూస్ చానల్‌లో పనిచేయుటకు,తెలంగాణ, ఏపీలో నియోజకవర్గ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను

వివరాలకు సంప్రదించండి

సి.హెచ్ శివ కుమార్

9494117870,

9553335493



RNI NO,TELTEL/2023/88524

# మెదక్ టుడే

తెలుగు దినపత్రిక MEDAK TODAY

ఆదివారం, డిసెంబర్ 29 2024 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 02 | సంచిక 82


# మౌనమునికి కన్నీటి వీడ్కోలు..

## నిగమ్ బోధ్ ఘాట్‌లో ముగిసిన అంత్యక్రియలు

**హైదరాబాద్:**భారత మాజీ ప్రధాని, ప్రముఖ ఆర్థికవేత్త, ఉన్నత విద్యావంతుడు డాక్టర్ మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు పూర్తయ్యాయి. ఢిల్లీలోని నిగమ్ బోధ్ ఘాట్‌లో శనివారం మధ్యాహ్నం ఆయన అంతిమ సంస్కారాలు నిర్వహించారు. సైనిక లాంఛనాలతో మౌనమునికి అంతిమ వీడ్కోలు పలికారు. అంత్యక్రియలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖర్, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, జేపీ నడ్డా, రాజ్‌నాథ్ సింగ్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కాంగ్రెస్ అగ్రనాయకులు మల్లికార్జున ఖర్గే, సోనియా గాం ధీ, రాహుల్ గాంధీ,





ప్రియాంక గాంధీ, ఢిల్లీ ఎల్జీ వీకే సక్సేనా, త్రివిధ దళాధిపతులు, విదేశీ ప్రతినిధులు సహా పలువురు నేతలు పాల్గొన్నారు. చివరి సారిగా ఆయన పార్థివదేహం వద్ద అంజలి ఘటించి కన్నీటి వీడ్కోలు పలికారు. మన్మోహన్ సింగ్.. గురువారం రాత్రి ఢిల్లీలోని ఎయిమ్స్‌లో తుదిశ్వాస విడిచిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన వయసు 92. ఆర్థిక సంస్కరణల సూత్ర ధారి, యూపీఏ కూటమికి ప్రధానిగా 2004-14 మధ్య పని చేశారు. 1991లో మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు క్యాబినెట్ లో ఆర్థిక మంత్రిగా మన్మోహన్ సింగ్ దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు.మన్మోహన్ స్మారక స్థలం నిర్మించండి.. ప్రధాని మోదీకి ఖర్గే లేఖ మల్లికార్జున ఖర్గే కోరారు.

# బడుగుల గళం పీజేఆర్

● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళి



**/హైదరాబాద్,డిసెంబర్28:** పేద ప్రజలకు అన్ని వేళలా అండగా నిలిచిన వ్యక్తి మాజీ మంత్రి పి.జనార్ధన్ రెడ్డి అని ముఖ్యమంత్రి కొనియాడారు. పీజేఆర్ వర్ధంతి ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి పూల మాల వేసి నివాళులర్పించారు. 1994 నుంచి 1999 వరకు సీఎల్పీ నేతగా ఆయన పని చేసిన ఆయన నిత్యం ప్రజా సమస్య ల పరిష్కా రానికి పోరాడారని, తెలంగాణ వాదానికి బలమైన గొంతుకగా నిలిచారని సీఎం తెలిపారు. కాగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవం రోజే పిజెఆర్ గుండెపోటుతో హఠాన్మరణం చెందారు.

### ఫార్ములా-ఈ కార్ రేస్ వ్యవహారంలో

# కేటీఆర్‌కు మరో షాక్

**హైదరాబాద్:** ఫార్ములా-ఈ కార్ రేసింగ్ కేసు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ ఈడీ నోటీసులు జారీ చేసింది. 7 జనవరి, 2025న తమ ఎదుట విచారణకు హాజరు కావాలని ఈడీ నోటీసుల్లో తెలిపింది. సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ హెచ్ఎమ్ డీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి సైతం ఈడీ నోటీసులు అందచేసింది. వారిద్దరినీ జనవరి 2, 3 తేదీల్లో విచారణకు రావాలని చెప్పింది. ఏసీబీ ఎఫ్ఐఆర్ ఆధారంగా పీఎంఎల్ఏ కింద వారిని ఈడీ విచారణ చేయనుంది. ఫార్ములా-ఈ కార్ రేస్ వ్యవహారంలో వీరంతా పెమా నిబంధనలు



ఉల్లంఘించినట్లు ఈడీ ఇప్పటికే గుర్తించింది. ఎఫ్ఈవోకు నగదు బదిలీ తో పాటు ఆర్థిక అవకతవకలు జరిగినట్లు ఈడీ అనుమానం వ్యక్తం చేస్తోంది. ఈ నేపథ్యంలోనే వారికి నోటీసులు ఇచ్చి విచారణకు రావాలని ఆదేశించింది.ఏసీబీ కౌంటర్ అఫిడవిట్..ఫార్ములా-ఈ కార్ రేస్ వ్యవహారంలో ఏసీబీ కౌంటర్ అఫిడవిట్‌ను నిన్న(గురువారం) హైకోర్టు ముందుంచింది. ఈ సందర్భంగా మంత్రి హోదాలో కేటీఆర్ చేసిన తప్పులు, సచివాలయ బిజినెస్ రూల్స్ ఉల్లంఘన, ఆర్థిక శాఖను బేఖాతర్ చేసిన వైనాన్ని హైకోర్టు ముందుంచింది. విదేశీ కరెన్సీ సహా అనేక ఉల్లంఘనలకు కేటీఆర్ పాల్పడ్డారని తెలిపింది. సచివాలయ బిజినెస్ రూల్స్ 9, 11 ప్రకారం నిర్ణీత మొత్తం కన్నా ఎక్కువగా ఏ శాఖ అయినా ఖర్చు చేయాల్సి వస్తే ఆర్థిక శాఖ అనుమతి తీసుకోవాలని తెలిపింది.

# అక్రమ నిర్మాణాలపై హైడ్రా

## కొత్త సంవత్సరంలో హైడ్రా మరింత దూకుడు

**హైదరాబాద్:** కొత్త సంవత్సరంలో హైడ్రా మరింత దూకుడు పెంచుతుందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. కూల్చివేతలు ఆగలేదు.. ఇంకా ఉంటాయని స్పష్టంచేశారు. చెరువుల హద్దులపై గ్రౌండ్ వర్క్ జరుగుతోందని అన్నారు. స్పష్టత రాగానే హైడ్రా యాక్టివ్‌గా ఉంటుందని తెలిపారు. చెరువులను అభివృద్ధి చేస్తూ.. అక్రమ నిర్మాణాలు కూల్చేస్తామని స్పష్టం చేశారు.నిర్ధారణ అనంతరం అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామని చెప్పారు. ఇందుకోసం 15 హైడ్రా బృందాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. భాగ్యనగరంలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై హైడ్రా కఠినంగానే ఉంటుందని తేల్చిచెప్పారు. అక్రమ నిర్మాణాలపై ప్రజల్లో అవగాహన కల్పించామని తెలిపారు. 2024 జూలై 19వ తేదీన హైడ్రా ఆవిర్భవించిందని అన్నారు. హైడ్రా 5 నెలల పని తీరు, వచ్చే ఏడాది కార్యాచరణను



ప్రకటిస్తున్నామని రంగనాథ్ తెలిపారు. ఇవాళ(శనివారం) హైడ్రా కార్యాలయంలో రంగనాథ్ మీడియాతో మాట్లాడారు. లోపల.. 2050 కిలోమీటర్ల పరిధి.. తెలంగాణలో 33 శాతం హైడ్రా పరిధిలోకి వస్తుందని స్పష్టం చేశారు. హైడ్రా ఇప్పటికే 200 ఎకరాల భూమిని కాపాడిందని గుర్తుచేశారు.ఇప్పటివరకు 8 చెరువులు, 12 పార్కులను కాపాడామని అన్నారు.బఫర్ జోన్‌లపై ప్రజల్లో అవగాహన పెరిగిందని రంగనాథ్ పేర్కొన్నారు. త్వరలో హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. కొత్తగా 1025 చెరువుల హద్దులను ఏర్పాటు చేస్తున్నామని రంగనాథ్ చెప్పారు. హైదరాబాద్‌లో హైడ్రా సమాచారం చేరవేయడం కోసం ఓ ఒడియో ప్రారంభిస్తామని తెలిపారు. జూలై 19వ తేదీకు ముందు తర్వాత అక్రమ కట్టడాలను శాటిలైట్ ఇమేజ్ ద్వారా గుర్తిస్తున్నామని అన్నారు. అక్రమ నిర్మాణాలు కూల్చివేయడమే హైడ్రా పని కాదని.. 12 చెరువులను పునరుద్దరణ చేస్తున్నామని చెప్పారు.డీఆర్ఎఫ్‌లో 72 టీమ్స్ ఏర్పాటు తెలిపారు.

# ఆ బిల్లులు విడుదల చేయాలి

## రేవంత్ ప్రభుత్వం నిర్లక్ష్యం

**సిద్ధిపేట జిల్లా:** మెస్ చార్జీలు విడుదల చేయడంలో రేవంత్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 4 నెలల మెస్ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని.. వాటిని ఎప్పుడు విడుదల చేస్తారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ మాటలు కోటలు దాటుతున్నావి.. చేతలు గడప దాటడం లేదని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో చెప్పిన మాటలకే దిక్కులేదు..మెస్ చార్జీలు ఇంకా ఎందుకు పెంచడంలేదని ప్రశ్నించారు. విద్యార్థులకు పెంచిన మెస్ చార్జీలను రేవంత్ ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి వద్ద ఉన్న శాఖలో విలువ లేదన్నారు. ముఖ్యమంత్రి మాటలు ఉత్తుత్తి మాటలని.. అమలు కావడం లేదని హరీష్‌రావు విమర్శించారు. సిద్ధిపేట నాసర్‌పురాలోని రెసిడెన్షియల్ బ్రిడ్జ్ పాఠశాలలో ఇవాళ(శనివారం) విద్యార్థులకు హరీష్‌రావు దుప్పట్లు పంపిణీ



చేశారు. పవనసుత యూత్ సేవా సమితి ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ చేశారు. రాష్ట్రంలో ఉన్న యూత్ , ఎన్. జి.ఓలు ఏదో ఒక స్కూల్‌ను దత్తత తీసుకుని సేవా చేయాలని పిలుపునిచ్చారు. నవంబర్ వరకు రేవంత్ ప్రభుత్వం మెస్ ఛార్జీలు ఇవ్వాలని కోరారు. కాస్మొటిక్ చార్జీలు రూ. 200కు పెంచాలని డిమాండ్ చేశారు. పీఎం అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్‌కు కేంద్ర ప్రభుత్వం డబ్బులు ఇచ్చిన..రాష్ట్ర ప్రభుత్వం ఇంకా నిధులు ఎందుకు విడుదల చేయడం లేదని నిలదీశారు. సీఎం రేవంత్‌రెడ్డి అన్ని అబద్ధాలే చెబుతున్నారు..1వ తేదీన జీతాలు రావడం లేదు..10వ తేదీన మాత్రమే వస్తున్నాయని అన్నారు. ఉద్యోగులను సెస్పెండ్ చేయడం కాదు..ముఖ్యమంత్రినే సెస్పెండ్ చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి వద్ద ఉన్న శాఖలపై రివ్యూ చేసుకోవాలని హరీష్‌రావు హితవు పలికారు.అంతకుముందు.. సిద్ధిపేట అర్బన్ మండలం పొన్నాలలో వికాస తరంగిణి ఆధ్వర్యంలో వేద భవన్‌లో జరిగిన శ్రీ గోదాదేవి కళ్యాణం, శ్రీ సుదర్శన యాగంలో హరీష్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. వికాస్ తరంగిణికి ప్రభుత్వం తెలిపారు.

### మన్మోహన్‌కు నివాళి కోసం

# అసెంబ్లీ భేటీ

● 30న ప్రత్యేక సమావేశం ఏర్పాటు

**/హైదరాబాద్,డిసెంబర్28:** దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు నివాళి అర్పించేందుకు తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఈ నెల 30వ తేదీన జరగనుంది. సోమవారం ఉదయం 10 గంటలకు సభ ప్రారం భం కానుంది. సంతాప దినాల్లో భాగంగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు శాసన సభ నివాళులర్పించనుంది. మాజీ ప్రధాని, ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్(92) గురువారం రాత్రి కన్నుమూశారు. గత కొన్నాళ్లుగా వృద్ధాప్య సంబంధ సమస్యలతో బాధపడుతున్న ఆయన గురువారం రాత్రి స్పృహ కోల్పోవడంతో కుటుంబసభ్యులు దవాఖానకు తరలించారు. దాదాపు గంటన్నర పాటు ఆయనకు చికిత్స అందించేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదని, 9.51 గంటలకు ఆయన తుదిశ్వాస విడిచారని ఎయిమ్స్ ప్రకటించింది. మన్మోహన్ మృతికి సంతాప సూచకం గా కేంద్రం 7 రోజుల సంతాప దినాలను కూడా ప్రకటించింది.


### దల్లేవాల్‌కు వైద్య సాయం


# అందకుండా అడ్డంకులు

**న్యూఢిల్లీ,డిసెంబర్28:** రైతు సంఘాల నేతలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్లేవాల్ ఆరోగ్యం రోజురోజుకీ క్షీణిస్తున్నా.. ఆయనకు వైద్య సహాయం అందకుండా అడ్డుకుంటున్న రైతు సంఘాల తీరును అత్యున్నత న్యాయస్థానం తప్పుబట్టింది. నిజంగా ఆయన క్షేమం కోరుకునేవారైతే అలా అడ్డుకోరనే విషయాన్ని వారికి తెలియ జేయాలని జస్టిస్ సూర్యకాంత్ పంజాబ్ చీఫ్ సెక్రటరీకి సూచించారు. దల్లేవాల్‌కు వైద్య సహాయం అందించాలన్న ఆదేశాలను అమలుచేయకుండా కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారంటూ పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌కు వ్యతిరేకంగా దాఖలైన వ్యాజ్యంపై విచారణలో భాగంగా అత్యున్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. నిరవధిక దీక్షను కొనసాగిస్తున్న దల్లేవాల్‌కు వైద్య సహాయం అందేలా చూడాలని తాము పంజాబ్ ప్రభుత్వానికి ఆదేశాలు

### తెలంగాణ సిఫారసు లేఖలపై

# ఇంకా నిర్ణయం తీసుకోలేదు





**హైదరాబాద్:**తెలంగాణ ప్రజాప్రతినిధుల నుంచి వచ్చే సిఫారసు లేఖలను అనుమతించాలని టీటీడీ నిర్ణయం తీసుకుందని నిన్నటి నుంచి పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. తెలంగాణ నాయకుల విజ్ఞప్తి మేరకు వారానికి రెండు సార్లు సిఫారసు లేఖలను టీటీడీ అనుమతిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే అవన్నీ పుకార్లు మాత్రమేనని టీటీడీ ఈవో శ్యామల రావు క్లారిటీ ఇచ్చారు.తెలంగాణకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీల సిఫారసు లేఖలతో శ్రీవారి దర్శనానికి టీటీడీ అనుమతించిందనే వార్తలను ఈవో శ్యామల రావు ఖండించారు. ఈ అంశంపై ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశారు. కలియుగ వైకుంఠం తిరుమల శ్రీవారి దర్శనానికి తెలంగాణకు చెందిన ప్రజాప్రతినిధుల చర్చ జరుగుతోంది.

# ఎమ్మెల్సీ కవితక్క నాయకత్వంలోనే బిసి కులాలకు న్యాయం జరుగుతుంది

**గుంజపడుగు హరిప్రసాద్ బిసి కులాల సంఘాల నాయకుడు**



**(స్టేట్ బ్యూరో)డిసెంబర్,28, మెదక్ టుడే న్యూస్:** శనివారం కరీంనగర్‌లో సమావేశంలో గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ, హైదరాబాదులో కవితక్క నివాసంలో నిన్న జరిగిన సమావేశానికి వచ్చిన బీసీ కులాల సంఘాల మద్దతు కవితక్కకు వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ నాయకుల కాళ్ళ కింద భూమి కదులుతుంది. అందుకే వారు అనాలోచితంగా కవితక్క మీద విమర్శకులు చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కవితక్క పైన చేసిన వ్యాఖ్యలను యావత్తూ బీసీ సమాజం తీవ్రంగా ఖండిస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు నూట ముప్పై బిసి కులాలు ఉంటే నిన్నటి రోజున కవితక్క నివాసంలో జరిగిన సమావేశంలో డెబ్బై శాతం బిసి కులాలు హాజరై కవితక్క నాయకత్వంలో బీసీ ఉద్యమానికి సంపూర్ణ మద్దతును ప్రకటించడం జరిగింది. బిసి ల నుండి కవితక్క కు వచ్చిన స్పందన చూసిన తర్వాతనే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇష్టమొచ్చిన రీతిలో మాట్లాడుతున్నారు. కవితమ్మ బీసీ కాదని కవితమ్మకు బీసీలకు ఏం సంబంధం అని ఇలా మాట్లాడుతున్నారు. అలా అయితే బీసీల గురించి మాట్లాడే రాహుల్ గాంధీది బీసీ వర్గమా. తెల్లారి నోరు తెరిస్తే బీసీల గురించి అబద్ధపు హామీలు ఇస్తూ బీసీలకు రిజర్వేషన్ గురించి చెప్పి కులగనున చేస్తాం అనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ది కూడ బీసీ వర్గం కాదు వీళ్ళది ఏ వర్గమో ఆది శ్రీనివాస్ చెప్పాలి. బీసీ అయితేనే బీసీల గురించి మాట్లాడాలా. అలా ఎక్కడైనా ఉందా అది కాంగ్రెస్ రాజ్యాంగమా అని బీసీ కులాలు ప్రశ్నిస్తున్నాయి. ఎమ్మెల్సీ కవితక్క బీసీ సంక్షేమం కోసం, బీసీల ఐక్యత కోసం, బీసీల బాతుకులను బాగు చేయడం కోసమే కవితక్క ముందుకు వచ్చింది. ఈరాష్ట్రాన్ని ఎక్కువ కాలం పరిపాలించింది కాంగ్రెస్ పార్టీ స్వాతంత్రం వచ్చి 70 సంవత్సరాలకు పైగా అయినా కూడ బిసిలను వారి పార్టీ గాలికి వదిలి బీసీలను కేవలం ఓట్లు వేసే యంత్రాలుగా చూసిందే తప్ప బీసీల బతుకులు బాగు చేయాలని వారేన్నడు ప్రయత్నం చెయ్యలేదు. ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులాల సంక్షేమం జరిగిందంటే అది కేవలం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ద్వారానే జరిగింది అది చేనేత రంగం దూసుకున్న, ముదిరాజులకు చాప పిల్లల పెంపకమైన, గొల్ల కురుమలకు గొర్ల పంపిణీ అయినా, రజక నాయీబ్రాహ్మణులకు ఉచిత విద్యుత్ అయిన ఇలా అనేక కార్యక్రమాలు కేసీఆర్ గారి నాయకత్వంలోనే జరిగినాయి మరి ఆరోజు కూడ కవితక్క బీసీల పక్షాన పోరాడుతుంది. కవితక్క చిత్తశుద్ధిని చెంకించాల్సిన అవసరం కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేదు ముందు మీ నాయకత్వాన్ని బీసీలను ఎందుకు మోసం చేస్తున్నారో ముందు మీ పార్టీని ప్రశ్నించండి తెలంగాణలో అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం గడిచింది ఇప్పటికీ నలబై రెండు శాతం రిజర్వేషన్ ఊసే లేదు సంవత్సర కాలంగా బీసీలను అన్యాయానికి మోసానికి గురిచేస్తుంది కాంగ్రెస్ పార్టీ ఇది మీ పార్టీని ప్రశ్నించాల్సింది పోయి బీసీలను పక్షాన నిలిచే కవితక్క గురించి ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడితే బీసీ లందరూ కూడ తగిన బుద్ధి చెబుతారని బిసి కుల సంఘాల నాయకుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.

# ఫిబ్రవరి 3న మండే గుండెల వెయ్యి గొంతులు, లక్ష డప్పులతో మరో పోరాటానికి సిద్ధం

**- వర్గీకరణ అమలు అయ్యే వరకు ఉద్యమిస్తాం**
**- జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు మాధవి మాదిగ**



**తూప్రాన్, డిసెంబర్ 28, మెదక్ టుడే న్యూస్.** ఉమ్మడి జిల్లాల ఎమ్మార్పీఎస్ నాయకులకు విధిగా హాజరై ఫిబ్రవరి మూడో తారీఖున హైదరాబాద్ లో జరగబోవు వేయి గొంతుల లక్షడప్పుల మాదిగల ఆత్మగౌరవ ప్రదర్శన కవాత్ కోసం ముందస్తు ప్రణాళిక ప్రకారం అమలు చేయడానికి సమాయత్తం చేయాలి అని ఉమ్మడి మెదక్ జిల్లా మహిళా విభాగం ఎమ్మార్పీఎస్ అధ్యక్షురాలు మాధవి మాదిగ పిలుపు నిచ్చారు. ఈనెల 30 వ తారీఖున ఉదయం 11 గంటలకు నర్సాపూర్ లో జరగబోయే ఉమ్మడి మెదక్ జిల్లాల విశృత స్థాయి సమావేశాలను విజయవంతం చేయుట కొరకు మహా జననేత గౌరవనీయులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ అన్న గారి ఆదేశాల మేరకు ముఖ్య అతిథులుగా మెదక్ జిల్లా ఇన్చార్జ్ కళాకారుడు డప్పుల రమేష్ మాదిగ గారు మెదక్ జిల్లా ఇన్చార్జిగా ఎంఎస్పి నాయకులు కోళ్ల శివ మాదిగ గారు హాజరుకానున్నారనీ తెలిపారు. కావున ఉమ్మడి మెదక్ జిల్లాలోని ప్రధాన నాయకత్వం ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర జాతీయ నాయకులు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల సీనియర్ జూనియర్ నాయకత్వం, అలాగే మండల, గ్రామస్థాయి ప్రతి కార్యకర్త ఆసక్తి గల యువతీ యువకులు, స్టూడెంట్స్ ప్రతి ఒక్కరూ ఇట్టి సమావేశానికి హాజరై విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నామనీ మాధవి మాదిగ కోరారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన వెంటనే అన్ని రాష్ట్రాల కంటే ముందే ఆ యొక్క తీర్పును నేను మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నాను అని తెలిపారు, ఈ యొక్క వర్గీకరణ అన్ని రాష్ట్రాల కంటే ముందు తెలంగాణ నే ముందుంటుంది అని చెప్పినటువంటి సి.ఎం రేవంత్ రెడ్డి నేడు మాట మార్చి మోసానికి పాల్పడినటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి దీటుగా మరో యుద్ధానికి సిద్ధం కావలసిన సమయం ఆసన్నమైందన్నారు. ఇదే వెయ్యి గొంతుల లక్ష డప్పుల మాదిగల ఆత్మగౌరవ పోరాటటానికి నిదర్శన కవాత్ అని తెలిపారు.

ఏ బి సి డి వర్గీకరణ సాధించుకునే దిశలో ప్రతి ఒక మాదిగ బిడ్డ తన వంతు బాధ్యతను ప్రదర్శింప చేయవలసిన అవసరం ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలుసుకోవాల్సిన అవసరం కూడా ఉందని తెలియజేశారు. ఫిబ్రవరి 3 న జరగబోయే మాదిగల మండే గుండె చప్పుడును వేయి గొంతుల లక్ష డప్పుల భారీ ప్రదర్శన కవత్తును విజయవంతం చేయుట కొరకు మన వంతు బాధ్యతగా తీసుకోవాల్సిన ఆలోచన విధానాలను అమలులోకి ఆలోచన అమలుపరిచే విధి విధానాలను సమీక్షించుట కొరకు ఈ యొక్క సమావేశాన్ని నర్సాపూర్ హెడ్ క్వార్టర్ లో జరపడం జరుగుతుంది. కావున అందరూ సకాలంలో హాజరు కావాలని, సామాజిక ఉద్యమ నమస్కారాలు తెలియజేస్తూ ఎమ్మార్పీఎస్ ఉమ్మడి మెదక్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు మాధవి మాదిగ కోరారు.

# తెలంగాణ గ్రామీణ క్రీడా రంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా అహర్నిశలు కృషి

**పండగ వాతావరణం లో జిల్లాలో రాష్ట్రస్థాయి సీఎం కప్ సాఫ్ట్ బాల్ క్రీడా పోటీలు మొదలు**
**రాష్ట్ర మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సంతాప దినంగా మౌనం పాటించిన క్రీడాకారులు క్రీడాభిమానులు**
**జిల్లాలో అంగరంగ వైభవంగా రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు మొదలు**
**యువజన క్రీడల నిర్వహణ అధికారి నాగరాజు**





**(మెదక్ ప్రతినిధి)డిసెంబర్, 28,మెదక్ టుడే న్యూస్:** శనివారం మెదక్ పట్టణంలో మహిళలకు అవుట్డోర్ స్టేడియంలో మరియు పురుషులకు ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో సాఫ్ట్ బాల్ క్రీడా పోటీలు మొదలయ్యాయని యువజన క్రీడల నిర్వహణ అధికారి నాగరాజు పేర్కొన్నారు.

ఈ క్రీడా పోటీలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జిల్లాలో క్రీడా రంగాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తూ ప్రతిభావంతులైన క్రీడాకారులను తయారు చేయాలని ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ముందుకు పోవాలన్నారు ఇప్పటివరకు మొత్తం 21 జిల్లాలు క్రీడా పోటీలకు రిపోర్టు చేశాయని.336 మంది పురుషులు, 320మంది మహిళలు ఈ పోటీలలో పాల్గొన్నారు అని చెప్పారు. వీరితోపాటు 82 మంది వివిధ జిల్లాల జట్టు మేనేజర్లు, కోచ్ లు మరియు 25 మంది టెక్నికల్ అఫీషియల్స్ 80 మంది వ్యాయామ ఉపాధ్యాయులు మరియు జిల్లా యువజన మరియు క్రీడా శాఖ సిబ్బంది మొత్తం 843 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు అని చెప్పారు.ఈ పోటీలు 31-12-2024. వరకు కొనసాగుతాయని,ఈకార్యక్రమంలో పిఈటి ల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాయకులు, సాఫ్ట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి శ్యాంసుందర్ శర్మ, ఎస్ ఎ టి జి,పరిశీలకుడు భరత్ కుమార్, ఎస్ జి ఎఫ్, కార్యదర్శి రమేష్, పీడీలు దాసరి మధు, దేవేందర్ రెడ్డి, అశోక్, ప్రతాప్ సింగ్ , రాజేందర్, చంద్రమోహన్, వినోద్, లతీఫ ఉంది సార్, మాలతి మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. గెలుపొందిన వారి వివరాలు పేర్కొన్నారు

మహిళల విభాగంలో ఫలితాలు

1.నిజాంబాద్ 11-0 కొత్తగూడెం పై గెలుపు
2. సిద్దిపేట్ 11-0 పెద్దపల్లిపై గెలుపు
3. వరంగల్ 16-10 తో నల్గొండ పై గెలుపు
4. హనుమకొండ 13-02 ఓ హైదరాబాద్ పై గెలుపు,
5. రంగారెడ్డి 13-02 తో ఆసిఫాబాద్ బై గెలుపు
6. మహబూబ్నగర్ 10-00. జనగాంపై గెలుపు
7. జగిత్యాల్ 11-01 తో మంచిర్యాల్ పై గెలుపు.

పురుషుల విభాగంలో

1. హనుమకొండ 15-0 తో రాజన్న సిరిసిల్లపై గెలుపు
2. మెదక్ 12-0 మేడ్చల్ పై గెలుపు
3. హైదరాబాద్ 2-0 తో మంచిర్యాలపై గెలుపు.

# నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పటిష్ట ప్రణాళిక నడుమ చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్సీ షేరి సుభాష్ రెడ్డి..





**(మెదక్ ప్రతినిధి)డిసెంబర్, 28,మెదక్ టుడే న్యూస్:** శనివారం మెదక్ కలెక్టరేట్ కార్యాలయంలో మెదక్ నియోజకవర్గ అభివృద్ధిపై అదనపు కలెక్టర్ నగేష్, ముఖ్య ప్రణాళిక అధికారి , బద్రీనాథ్, ఈ.ఈ పి ఆర్ నరసింహులు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఎమ్మెల్సీ నియోజకవర్గ అభివృద్ధి నిధులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు ఎమ్మెల్సీ నియోజకవర్గ అభివృద్ధి నిధులతో పటిష్ట ప్రణాళికలతో అహర్నిశలు కృషి చేస్తున్నామని ఇందుకుగాను 2021- 22, 2022- 23 సంవత్సరము గాను 5 కోట్ల 60 లక్షల రూపాయల వ్యయంతో 94 పనులు చేపట్టడం జరిగిందని ఇందులో సిసి రోడ్లు, భవన నిర్మాణాలు ఉన్నట్లుగా చెప్పారు ఇప్పటివరకు 55 పనులు కంప్లీట్ చేయడం జరిగిందని, 24 పనులు వివిధ దశలో పురోగతిలో ఉన్నవని వివరించారు. పెండింగ్ పనులను వేగం పెంచాలని, వివిధ దశలలో పురోగతిలో ఉన్న పనులనువచ్చే జనవరి 2025 నెలాఖరు వరకు పూర్తి చేసే దిశగా లక్ష్యాలు కనుగుణంగా పనిచేయాలి అన్నారు. .2023-24 సంవత్సరమునకు 03 కోట్లు మంజూరైనవని ప్రభుత్వ మార్గదర్శకాలు వచ్చిన వెంటనే ప్రతిపాదన సిద్ధం చేసి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. నియోజకవర్గంలో గ్రీన్ ఫండ్ కింద 62 లక్షల నిధులు మంజూరైనవని మెదక్ పట్టణంలో గాని, కుల్చారం మండలంలో నవగ్రహ వనం నక్షత్రవనం కార్యక్రమం అమలు చేయాలని ఆలోచనతో ముందుకు పోతున్నామన్నారు. నవగ్రహ వనం అనగా 9 గ్రహాలకు సంబంధించి వివిధ చెట్లు నాటేందుకు ప్రణాళికలు రూపొందించాలని, 21 నక్షత్రాలకు గాను చెట్లు నాటి వాటి పేర్లు బోర్డులతో సహా ఏర్పాటు చేయాలని

వైకుంఠ రథాలు మంజూరు చేసేందుకు కూడా పునరా ఆలోచన చేస్తున్నామన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.

# ప్రేమకు అడ్డొస్తున్నాడని..బాలిక ప్రియుడిపై ప్రేమోన్మాది దాడి

**హైదరాబాద్:**బాలికను ప్రేమిస్తున్న ప్రియుడిపై ఓ ప్రేమోన్మాది కత్తితో దాడికి పాల్పడ్డాడు. తన ప్రేమను నిరాకరించిన బాలిక మరో యువకుడిని ప్రేమిస్తు ండటం తో అతడిపై కక్షగట్టిన ఆ ఉన్మాది దాడికి తెగబడ్డాడు. బాలిక ప్రేమించే ప్రియుడి గొంతుపై కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపర్చాడు. మధు రానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అమీ ర్‌పేట్ వెస్ట్ శ్రీనివాసకాలనీలో గురువారం రాత్రి ఈ దారుణం చోటుచేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. వెస్ట్ శ్రీనివాసకాలనీలోని కమ్యూనిటీహాల్ సమీపంలోని ఓ లేడీస్ హాస్టల్‌లో బాలిక(16) తన అక్కతో కలిసి వంటపని చేస్తున్నది.

# అన్నామలై శపథం.. అప్పటివరకు చెప్పులు వేసుకోరట

**హైదరాబాద్:**ఈ నేపథ్యంలో అన్నామలై సంచలన శపథాన్ని చేశారు. తమిళనాడులో డీఎంకే ప్రభుత్వం అధికారం నుంచి దిగిపోయే రోజు వరకు తాను చెప్పులు ధరించనంటూ తేల్చేశారు.తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై వరుస పెట్టి వార్తల్లోకి ఎక్కుతున్నారు. ఈ ఫైర్ బ్రాండ్ నేత ఏం చేసినా సంచలనమే. తమిళనాడులోని ప్రఖ్యాత అన్నా యూనివర్సిటీలో ఒక విద్యార్థిపై లైంగిక దాడి జరిగిన ఘటన ఆ రాష్ట్రంలో ప్రకంకపనల్ని క్రియేట్ చేస్తోంది. ఈ నేపథ్యంలో అన్నామలై సంచలన శపథాన్ని చేశారు. తమిళనాడులో డీఎంకే ప్రభుత్వం అధికారం నుంచి దిగిపోయే రోజు వరకు తాను చెప్పులు ధరించనంటూ తేల్చేశారు.కోయంబత్తూరులోని మీడియా సమావేశంలో మాట్లాడిన అన్నామలై.. డీఎంకే సర్కారు మీద తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అన్నా వర్సిటీ విద్యార్థి లైంగిక వేధింపుల కేసుపై ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును తప్పు పట్టారు. దీనిపై తన నిరసనను వ్యక్తం చేశారు. స్టాలిన్ ప్రభుత్వాన్ని దించే వరకు తాను చెప్పులు వేసుకోనన్న ఆయన.. చెప్పులు వేసుకోకుండానే తాను నడుస్తానని తేల్చారు. ఇప్పటికే ఎన్నికల్లో డబ్బులు ఆశగా చూపనని తేల్చిన ఆయన.. రూపాయి పంచకుండానే ఎన్నికలకు వెళతామని చెప్పటం తెలిసిందే.అంతేకాదు.. చెడు అంతం కావాలని పేర్కొంటూ తన నివాసంలో కొరాడా దెబ్బలతో మురుగున్ కు మొక్కు చెల్లించుకుంటానని చెప్పిన ఆయన.. అంత పని చేసి చూపించారు. తమిళనాడు వ్యాప్తంగా ఉన్న ఆరు మురుగన్ క్షేత్రాల్ని దర్శించుకునేందుకు 48 గంటల పాటు ఉపవాస దీక్ష చేస్తున్నట్లుగా ప్రకటించటం తెలిసిందే. ఇలా.. ఒకదానికి మించి మరొకటి అన్నట్లుగా చేస్తున్న వ్యాఖ్యలు అన్నామలై.. తమిళనాడులో హాట్ టాపిక్ గా మారారని తప్పదు.

## కాస్ట్ కో'లో 19 ఏళ్ల వ్యక్తి మృతి...

**హైదరాబాద్:**అమెరికాలోని అనేక భారతీయ కుటుంబాలకు "కాస్ట్ కో" కేవలం షాపింగ్ చేసే స్థలం మాత్రమే కాదు.. అదొక వీకెండ్ డెస్టినేషన్ అని అంటారు. రెగ్యులర్ గా ఫోన్ లో టచ్ లో ఉన్నప్పటికీ, లేనప్పటికీ.. వారాంతంలో మాత్రం ఇది రెగులర్ గెట్ టుగెథర్ ప్లేస్ అని చెబుతుంటారు. ఈ నేపథ్యంలో తాజాగా కాస్ట్ కో లోని రెస్ట్ రూమ్ లో ఓ యువకుడు మృతి చెందిన విషయం షాకింగ్ గా మారిందని అంటున్నారు.అవును... అమెరికాలోని అనేక భారతీయ కుటుంబాలకు ఒక షాపింగ్ స్థలంగానే కాకుండా.. ఓ వీకెండ్ డెస్టినేషన్ గా, గెట్ టుగెదర్ గా మారిన మెకిన్నే కాస్ట్ కో లో 10 ఏళ్ల యువకుడు ఫ్యామిలీ రెస్ట్ రూమ్ లో చనిపోయిన విషాద సంఘటన చోటు చేసుకుంది. ఈ సంఘ టన గురువారం సాయంత్రం జరిగిందని అంటున్నారు.

# సిఎంఆర్ బియ్యం డెలివేరి

**వేగం పెంచాలని అదనపు కలెక్టర్ నగేష్ రైస్ మిల్లర్స్ ను ఆదేశించారు**






**(మెదక్ ప్రతినిధి)డిసెంబర్, 28,మెదక్ టుడే న్యూస్:** శనివారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో సిఎంఆర్ బియ్యం డెలివేరి పురోగతి పై జిల్లాలని రైస్ మిల్లర్స్ తో అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న మిల్లర్లు వానాకాలం 2023-24 బియ్యం డెలివేరిని ప్రభుత్వం నిర్దేశించిన గడువు లోపల 100, పూర్తి చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. యాసంగి 2023-24 సీజన్లో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసి 2,52,013 మెట్రిక్ టన్నుల ధాన్యం జిల్లాలోని 67 రైస్ మిల్లులకు కేటాయించటం జరిగిందని, ఇందుకు గాను 1,70,856 మెట్రిక్ టన్నుల బియ్యం ప్రభుత్వానికి అందజేయాల్సి ఉంది అని తెలిపారు. ఇందులో ఈ రోజు నాటికి 99,339 మెట్రిక్ టన్నుల బియ్యం ప్రభుత్వానికి మిల్లర్లు అందజేశారని, ఇప్పటికే 58,టార్గెట్ పూర్తి చేశారని, మిగిలిన 42,టార్గెట్ పూర్తి చేయటానికి 71,517 మెట్రిక్ టన్నుల బియ్యం గడువులోపల ప్రభుత్వానికి అందజేయాలని రైస్ మిల్లర్లకు ఆదేశాలు జారీ చేశారు. ఇందుకు గాను ప్రభుత్వం 25-జనవరి, 2025 నాటికి 100% టార్గెట్ పూర్తి చేయాలని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.ఈ సమావేశం లో జిల్లా మేనేజర్, పౌర సరఫరాల హరికృష్ణ, జిల్లా పౌర సరఫరాల అధికారి సురేశ్ రెడ్డి, జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు చంద్రపాల్ మరియు జిల్లా రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

## ఆ రైతులపై సుప్రీంకోర్టు ఆగ్రహం.. దలేవాల్‌ను ఆస్పత్రిలో చేర్చాలని ఆదేశం



**హైదరాబాద్:**పంజాబ్‌లో రైతు సమస్యల పరిష్కారం కోసం డిమాండ్ చేస్తూ గత నెల 26 నుంచి నిరాహారదీక్ష చేస్తున్న రైతు నేత జగ్జీత్ సింగ్ దలేవాల్ ఆరోగ్య పరిస్థితి విషమంగా మారింది. దాంతో ఆయనను ఆస్పత్రికి తరలించకుండా ఇతర రైతు నాయకులు అడ్డుకుంటున్నారు. తమ డిమాండ్ల పరిష్కారంపై హామీ ఇచ్చిన తర్వాతనే దలేవాల్‌ను ఆస్పత్రికి తరలించేందుకు అంగీకరిస్తామని పట్టుబడుతున్నారు.ఆరోగ్యం క్షీణించిన నేపథ్యంలో రైతు నేత దలేవాల్‌ను వెంటనే ఆస్పత్రిలో చేరేందుకు ఒప్పించి, ఆస్పత్రికి తరలించాలని ఈ నెల 20న పంజాబ్ చీఫ్ సెక్రెటరీ, డీజీపీలను సుప్రీంకోర్టు ఆదేశించింది. అయితే ఈ ఆదేశాలను అమలు చేయడంలో వారు విఫలం కావడంతో వారికి వ్యతిరేకంగా కోర్టులో కంటెంప్ట్ పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌పై న్యాయస్థానం ఇవాళ విచారణ చేపట్టింది.దలేవాల్‌ను ఆస్పత్రికి తరలించకుండా ఇతర రైతు నేతలు అడ్డుకుంటున్నారని ప్రభుత్వం తరఫు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. దాంతో కోర్టు ఆ రైతు నేతలపై ఆగ్రహం వ్యక్తం చేసింది. దలేవాల్ క్షేమం కోరేవారు ఆవిధంగా ప్రవర్తించరని వ్యాఖ్యానించింది. రైతు నేతలతో మాట్లాడి దలేవాల్‌ను వెంటనే ఆస్పత్రికి తరలించాలని ఆదేశించింది.

## ఏపీ ప్రయాణికులకు గుడ్‌న్యూస్.. పండుగకు హైదరాబాద్ నుంచి ప్రత్యేక బస్సులు



**అమరావతి :** సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజలకు ఏపీఎస్ఆర్టీసీ గుడ్‌న్యూస్ తెలిపింది. పండుగకు హైదరాబాద్ నుంచి ఏపీలోని సొంత గ్రామాలకు వెళ్లడానికి ప్రత్యేక బస్సులు నడిపేందుకు చర్యలు చేపట్టింది.రెగ్యులర్‌గా నడిచే సర్వీసులతో పాటు 2,400 బస్సులను అదనంగా ఏర్పాటు చేయనున్నట్లు డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజన్ ఎల్. విజయలక్ష్మి తెలిపారు. ప్రత్యేక బస్సులు జనవరి 9 నుంచి 13వ తేదీ వరకు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి సాధారణ చార్జీలతోనే ఈ బస్సులు బయలుదేరుతాయని తెలిపారు.ప్రయాణికులు ఏపీఎస్ఆర్టీసీ వెబ్‌సైట్ నుంచి లేదా అధీకృత టికెట్ బుకింగ్ ఏజెంట్ల నుంచి ముందస్తుగా బుక్ చేసుకోవచ్చని వివరించారు. ఎంజీబీఎస్‌లో ప్రయాణికులు, బస్సుల రద్దీ దృష్ట్యా జనవరి 10 నుంచి 12 వరకు కర్నూలు, చిత్తూరు, నెల్లూరు. అనంతపురం, మాచర్ల, ఒంగోలు వైపు వెళ్లే రెగ్యులర్, ప్రత్యేక బస్సులను గౌలిగూడ సీబీఎస్ నుంచి నడుపుతారని తెలిపారు.

## జమ్ము కశ్మీర్‌పై మంచు వర్షం.. ఆకట్టుకుంటున్న



**హైదరాబాద్:**జమ్ము కశ్మీర్‌లో భారీగా మంచు వర్షం కురుస్తోంది. శ్రీనగర్ దోడా, పుల్వామా, అనంత్‌నాగ్, బారాముల్లా, సోనమార్గ్, బంది పోర పూంచ్, రాజౌరి సహా అనేక ప్రాంతాల్లో విపరీతంగా మంచు పడుతూనే ఉంది. దీంతో ఆయా ప్రాంతాలు కనుచూపు మేర శ్వేత వర్ణాన్ని సంతరి ంచుకు న్నాయి.జమ్ముకశ్మీర్‌లోని ఎత్తైన ప్రాంతాల్లో నిరంతరంగా మంచు కురుస్తోంది. దీంతో రహదారులు, ఇళ్లు, భవనాలు, చెట్లు, వాహనాలు, ఎత్తైన కొండలపై పడుతున్న మంచు దృశ్యాలు ఆకట్టుకుంటున్నాయి. చిన్నారులు, స్థానిక ప్రజలు, సందర్శకులు మంచు వర్షాన్ని ఆస్వాదిస్తున్నారు. మంచు గడ్డలతో ఆటలు ఆడుకుంటూ ఎంజాయ్ చేస్తున్నారు.సాధారణంగా శీతాకాలంలో జమ్ముకశ్మీర్‌కు పర్యాటకుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. మంచు తెరల మాటు నుంచి కశ్మీర్ లోయలు, కొండల అందాలను వీక్షించేందుకు దేశ నలుమూలల నుంచేగాక, విదేశాల నుంచి కూడా పర్యాటకులు భారీగా తరలివస్తారు.

మంచు వర్షానికి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం ఆకట్టుకుంటున్నాయి.మరోవైపు భారీగా మంచు పడుతుండటంతో శ్రీనగర్ సహా ప్రధాన ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు కనిష్ఠానికి చేరాయి. ఉష్ణోగ్రతలు మైనస్ డిగ్రీలకు పడిపోయాయి. దీంతో చలి తీవ్రతకు కశ్మీర్ ప్రజలు గజగజ వణుకుతున్నారు. చలిమంటలు వేసుకొని ఉపశమనం పొందుతున్నారు. ప్రముఖ దాల్ సరస్సు సహా పలు నదులు గట్టకట్టుకుపోయాయి.

## జోష్ నింపిన న్యూఇయర్.. సిమ్లా, మనాలికి పోటెత్తిన పర్యాటకులు.. హిల్ స్టేట్‌లో భారీగా ట్రాఫిక్ జామ్

**హైదరాబాద్:**2024 సంవత్సరం ముగింపునకు వచ్చేసింది. 2025 సంవత్సరానికి వెల్‌కం చెప్పేందుకు అందరూ రెడీ అవుతున్నారు. అయితే, చాలా మంది వినూత్నంగా న్యూ ఇయర్‌ను సెలబ్రేట్ చేసుకునేందుకు సిద్ధమయ్యారు. స్నేహితులు, కుటుంబీకులతో కలిసి పార్టీలు జరుపుకోవడంతోపాటు విహార యాత్రలకు తరలివెళ్తున్నారు. ఈ క్రమంలోనే హిల్ స్టేట్ హిమాచల్ ప్రదేశ్ పర్యాటకులతో కళకళలాడుతోంది.ప్రస్తుతం హిమాచల్‌లో భారీగా మంచు పడుతోంది. శుక్రవారం లాహౌల్ స్పితి, మనాలి ఎగువ ప్రాంతాల్లో భారీగా మంచు కురిసింది. సోలాంగ్ వ్యాలీ, రోహ్‌తంగ్‌పాస్, అటల్ టన్నెల్ ప్రాంతాలు మంచుతో పర్యాటకుల ఆహ్వానిస్తున్నాయి. న్యూఇయర్‌కి తోడు మంచు అందాలు పర్యాటకులను ఆహ్వాని స్తున్నాయి. దీంతో దేశంలోని వివిధ ప్రాం తాల నుంచి ప్రజలు కొండ ప్రాంతానికి పోటెత్తుతున్నారు. సిమ్లా, మనాలి, కసోల్ తదితర ప్రాంతాలు పర్యాటకులతో సంద డిగా మారాయి. మరోవైపు భారీగా వాహ నాలు రావడంతో ట్రాఫిక్ రద్దీ నెలకొంది గత వారం రోజుల్లో 30 వేల మందికి పైగా




ప్రజలు మనాలిని సందర్శించినట్లు అధికారులు తెలిపారు. దాదాపుగా 10 వేల వాహనాలు పట్టణంలోకి ప్రవేశించినట్లు పేర్కొన్నారు. న్యూఇయర్ వేడుకల కోసం సుమారుగా 20 వేల మందికిపైగా పర్యాటకులు హిల్ స్టేషన్‌ను సందర్శిస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. శుక్రవారం సాయంత్రం మనాలి సోలాంగ్ నాలా రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ నెలకొంది.సోలాంగ్ వ్యాలీలో భారీగా మంచు కురుస్తుండటంతో ముందు వాహనాలు కనిపించని పరిస్థితి. ఈ కారణంగా సుమారు 1,000 వాహనాలు అక్కడ చిక్కుకుపోయినట్లు అధికారులు తెలిపారు. ఆయా వాహనాల్లో దాదాపు 5000 మంది పర్యాటకులు ఉన్నట్లు పేర్కొన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. పర్యాటకులను కులు పోలీసులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ప్రస్తుతం అక్కడ రెస్క్యూ ఆపరేషన్స్ కొనసాగుతున్నాయి.

## వైఎస్సార్ జిల్లాలో విషాదం.. అప్పుల బాధతో రైతు కుటుంబానికి చెందిన నలుగురు ఆత్మహత్య



**అమరావతి :** వైఎస్సార్ కడప జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. జిల్లాలోని సింహాద్రిపురం మండలం దిద్దేకుంట గ్రామంలో ఒకే కుటుంబానికి నలుగురు ఆత్మహత్య చేసుకోవడం కలకలం సృష్టిస్తోంది. అప్పుల బాధతో భార్య, ఇద్దరు పిల్లలతో రైతు నాగేంద్ర ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. మృతుల్లో భర్త నాగేంద్ర, భార్య వాణి, కుమారుడు భార్గవ్, కుమార్తె గాయత్రి ఉన్నారు.గత కొంతకాలంగా నాగేంద్ర సొంత పొలంతో పాటు కౌలుకు భూమి తీసుకుని సాగు చేస్తున్నాడు. రూ. 20 లక్షల అప్పులు తీర్చలేక సొంత పొలంలోనే బలవన్మరణానికి పాల్పడ్డారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఒత్తిడి, ఆందోళన అధికంగా ఉంటున్నాయా.. అయితే ఈ ఆహారాలను తినండి..!



**హైదరాబాద్:**నిత్యం చాలా మంది ప్రస్తుతం ఒత్తిడి, ఆందోళనను ఎదుర్కొంటున్నారు. ఇవి వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. పని ఒత్తిడి, ఉద్యోగ, వ్యాపార సమస్యలు, ఆర్థిక సమస్యలు, ఆరోగ్య సమస్యలు.. ఇలా చాలా మందికి అనేక కారణాల వల్ల ఒత్తిడి ఉంటోంది. దీన్నుంచి బయట పడే మార్గం కూడా చాలా మందికి తెలియడం లేదు. అయితే ఒత్తిడి విపరీతంగా ఉన్నప్పుడు పలు రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల దీని నుంచి బయట పడవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ ఆహారాలను తింటే మన శరీరంలో హ్యాపీ హార్మోన్లు యాక్టివేట్ అవుతాయి. ఇవి మూడ్‌ను మారుస్తాయి. దీంతో ఒత్తిడి, ఆందోళన నుంచి విముక్తి లభిస్తుంది. మానసిక ప్రశాంతత పొందవచ్చు. మైండ్ రిలాక్స్ అయి నిద్ర కూడా చక్కగా పడుతుంది. ఇక ఒత్తిడిని తగ్గించే ఆ ఆహారాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

ఆకుకూరలు..ఒత్తిడి, ఆందోళన అధికంగా ఉన్నవారు ఆకుకూరలను తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలి. వారంలో కనీసం 2 నుంచి 3 సార్లు ఆకుకూరలను తింటే ఒత్తిడి నుంచి బయట పడవచ్చు. ముఖ్యంగా పాలకూర వంటి ఆకుకూరల్లో విటమిన్లు, మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. పాలకూరలో మెగ్నిషియం అధికంగా ఉంటుంది. మన శరీరంలో తగినంతగా మెగ్నిషియం లేకపోతే ఆందోళన, కంగారు, ఒత్తిడి వస్తాయని సైంటిస్టులు చెబుతున్నారు. కనుక మెగ్నిషియం అధికంగా ఉండే ఆహారాలను తీసుకుంటే ఈ సమస్యల నుంచి బయట పడవచ్చు. తరచూ పాలకూరను ఆహారంలో భాగం చేసుకుంటే మెగ్నిషియం సమృద్ధిగా లభిస్తుంది. ఇది ఒత్తిడి నుంచి బయట పడేస్తుంది. మనసుకు ప్రశాంతతను ఇస్తుంది.బ్రౌన్ రైస్..బ్రౌన్ రైస్, క్వినోవా, ఇతర తృణ ధాన్యాల్లో సంక్లిష్టమైన కార్బొహైడ్రేట్లు ఉంటాయి. ఇవి షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. అలాగే మూడ్‌ను మార్చడంలో సహాయ పడతాయి. దీంతో కోపం, విసుగు, ఆందోళన, ఒత్తిడి నుంచి బయట పడవచ్చు. అలాగే తాజా పండ్లను కూడా ఆహారంలో భాగం చేసుకోవచ్చు. ముఖ్యంగా మెగ్నిషియం అధికంగా ఉండే బ్లూబెర్రీలు, స్ట్రాబెర్రీలను తినాల్సి ఉంటుంది. వీటిల్లో యాంటీ ఆక్సిడెంట్లు కూడా అధికంగానే ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నాశనం చేస్తాయి. దీంతో వాపులు తగ్గుతాయి. ఒత్తిడి, ఆందోళన నుంచి ఉపశమనం లభిస్తుంది. మానసిక ప్రశాంతత కలుగుతుంది.చేపలు..అవకాడోలను చాలా మంది చూసే ఉంటారు. ఇవి పండ్ల జాతికి చెందినవి. మనకు ఎక్కువగా సూపర్ మార్కెట్లలో లభిస్తుంటాయి. అవకాడోలలో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ముఖ్యంగా వీటిల్లో ఫైబర్, పలు రకాల బి విటమిన్లు అధికంగా ఉంటాయి. ఇవి మెదడు పనితీరును మెరుగు పరుస్తాయి. దీంతో నాడీ మండల వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. సాల్మన్, సార్డైన్స్, మాకరెల్, ట్యూనా వంటి చేపల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వులు. వాపులను తగ్గిస్తాయి. మూడ్‌ను మారుస్తాయి. ఒత్తిడి నుంచి బయట పడేలా చేస్తాయి. కనుక ఈ ఆహారాలను తరచూ తింటుంటే ఒత్తిడి, ఆందోళన నుంచి బయట పడవచ్చు. మానసికంగా దృఢంగా, ఆరోగ్యంగా ఉంటారు.

## జంతు సంబంధ పాలను తాగలేరా..? అవి ఇష్టం లేదా..? అయితే వృక్ష సంబంధ పాలను తాగండి..!



**హైదరాబాద్:** పాలను తాగడం వల్ల ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయో అందరికీ తెలిసిందే. పాలలో మన శరీరానికి కావల్సిన దాదాపు అన్ని పోషకాలు ఉంటాయి. అందుకనే పాలను సంపూర్ణ పౌష్టికాహారంగా పిలుస్తారు. చిన్నారులకు పోషణ లభించాలంటే కచ్చితంగా పాలను తాగించాల్సి ఉంటుంది. దీంతో వారిలో ఎదుగుదల సరిగ్గా ఉంటుంది. ఇక పెద్దలు కూడా కొవ్వు తీసిన పాలను తాగడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. అయితే పాలలో లాక్టోజ్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది అందరికీ పడదు. అందువల్ల పాలను తాగితే కొందరికి పడవు. అలర్జీలు వస్తాయి. అయితే అలాంటి వారు వృక్ష సంబంధ పదార్థాలతో తయారు చేసిన పాలను తాగవచ్చు. సాధారణ పాలకు ప్రత్యామ్నాయంగా ఇవి పనిచేస్తాయి. సాధారణ పాలలో ఉండే పోషకాలు అన్నీ ఈ పాలలోనూ ఉంటాయి. ముఖ్యంగా వృక్ష సంబంధ పాలలో లాక్టోజ్ ఉండదు. ఫలితంగా ఈ పాలను ఎవరైనా తాగవచ్చు. పాలు అంటే అలర్జీ ఉన్నవారు వృక్ష సంబంధమైన పాలను తాగుతుంటే పోషకాలను పొందవచ్చు. అలర్జీలు రావు. వృక్ష సంబంధమైన పాలలో పలు రకాలు కూడా ఉన్నాయి.

బాదంపాలు..వృక్ష సంబంధమైన పాల విషయానికి వస్తే బాదంపాలను మొదటి స్థానంలో ఉంటాయని చెప్పవచ్చు. మార్కెట్‌లో మనకు బాదంపాలు లభిస్తాయి. కానీ వీటిలో చక్కెర అధికంగా ఉంటుంది. కనుక బాదంపాలను మనం ఇంట్లోనే సులభంగా తయారు చేసి తాగవచ్చు. సాధారణ పాలు అంటే ఇష్టం లేని వారు లేదా ఆ పాలు పడని వారు బాదంపాలను తాగవచ్చు. బాదంపప్పులను నీటిలో నానబెట్టి పొట్టు తీసి వాటిలో నీళ్లు పోసి మిక్సీ పట్టాలి. అనంతరం వడకట్టాలి. దీంతో బాదంపాలు రెడీ అవుతాయి. ఈ పాలలో అవసరం అనుకుంటే కాస్త తేనె వేసి తాగవచ్చు. బాదంపప్పులో అనేక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా విటమిన్ ఇ, మెగ్నిషియంతోపాటు ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. అందువల్ల బాదంపాలను తాగితే మనకు ఎంతగానో మేలు జరుగుతుంది.సోయాబీన్స్ పాలు..సోయాబీన్స్‌తోనూ పాలను తయారు చేసి తాగవచ్చు. సోయాపాలు కూడా మనకు మార్కెట్‌లో లభిస్తాయి. కానీ వీటిని కూడా ఇంట్లోనే తయారు చేసి తాగితే మంచిది. ఈ పాలలో ప్రోటీన్లు, ఐరన్, క్యాల్షియం సమృద్ధిగా ఉంటాయి. ఇవి మనకు పోషణను అందిస్తాయి. శరీరాన్ని శక్తివంతంగా మారుస్తాయి. ఈ పాలను మనం వంటల్లో కూడా ఉపయోగించవచ్చు. అలాగే కొబ్బరితో పాలను తయారు చేసి కూడా తాగవచ్చు. ఇందుకు గాను పచ్చి కొబ్బరిని ఉపయోగించాల్సి ఉంటుంది. కొబ్బరిలో మన శరీరానికి ఉపయోగపడే అనేక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా పొటాషియం, మాంగనీస్ ఉంటాయి. ఇవి మనకు రోగాలు రాకుండా రక్షిస్తాయి.ఓట్స్ పాలు..గుండె ఆరోగ్యాన్ని మెరుగు పరచడంలో, హార్ట్ ఎటాక్ రాకుండా చూడడంలో ఓట్స్ ఎంతగానో సహాయ పడతాయి. అయితే వీటితోనూ పాలను తయారు చేసి తాగవచ్చు. ఓట్స్‌లోనూ అనేక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా అనేక బి విటమిన్లతోపాటు ఫైబర్, ఐరన్ సమృద్ధిగా ఉంటాయి. ఓట్స్‌ను తీసుకుంటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. అలాగే రక్తం తయారవుతుంది. రక్తహీనత నుంచి బయట పడవచ్చు. ఇక జీడిపప్పుతోనూ పాలను తయారు చేసి తాగవచ్చు. ఈ పాలలో జింక్, మెగ్నిషియం సమృద్ధిగా ఉంటాయి. ఈ పాలను సూప్‌లు, స్మూతీలు, కాఫీలో కూడా ఉపయోగించవచ్చు. అలాగే బియ్యంతోనూ పాలను తయారు చేసి తాగవచ్చు. వీటిల్లో పిండి పదార్థాలు, పలు రకాల బి విటమిన్లు ఉంటాయి. ఇలా జంతువులు పాలు పడని వారు లేదా ఆ పాలు అంటే ఇష్టం లేని వారు వృక్ష సంబంధ పదార్థాలతో చేసిన పాలను ప్రత్యామ్నాయంగా తాగవచ్చు. ఈ పాలతోనూ అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

## ఇదో రకం మాయ ధాన్యం కొనుగోలులో మిల్లర్ల దందా



**హైదరాబాద్:**గత ప్రభుత్వంలో ధాన్యం రైతులకు సక్రమంగా డబ్బు చెల్లించే విషయంలో అనేక ఆరోపణలు వచ్చాయి. సకాలంలో ధాన్యం డబ్బులు అందక రైతుల నుంచి తీవ్ర అసంతృప్తి వ్యక్తమయ్యేది.ఏపీలో రేషన్ బియ్యం కొనుగోళ్లు, విదేశాలకు ఎగుమతి చేయడంలో పేరుమోసిన మిల్లర్లు.. ఇప్పుడు కొత్తరకం దందాకు తెరలేపినట్లు ప్రభుత్వం గుర్తించింది. గతంలో ఎన్నడూ లేనట్లు ధాన్యం విక్రయించిన 24 గంటల్లో రైతులకు డబ్బు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం మిల్లర్లకు వరంగా మారిందని అంటున్నారు. రైతులకు ఠంచనుగా డబ్బు అందుతుండంతో.. కొంతమంది మిల్లర్లు తమ తెలివితేటలతో జేబులో పైసా తీయకుండా ప్రభుత్వ డబ్బుతో వ్యాపారం చేస్తూ కోట్లు సంపాది స్తున్నారు.ఏపీలో ధాన్యం కొనుగోలుపై చంద్రబాబు ప్రభుత్వం చాలా పకడ్బందీ చర్యలు తీసుకుంది. గత ప్రభుత్వంలో ధాన్యం రైతులకు సక్రమంగా డబ్బు చెల్లించే విషయంలో అనేక ఆరోపణలు వచ్చాయి. సకాలంలో ధాన్యం డబ్బులు అందక రైతుల నుంచి తీవ్ర అసంతృప్తి వ్యక్తమయ్యేది. ఇలాంటి పరిస్థితి కూటమి ప్రభుత్వంలో తలెత్తకూడదని సీఎం చంద్రబాబు భావించారు. ధాన్యం సేకరణకు నిధులు అందుబాటులో ఉంచారు.దీంతో రెండు నెలల కాలంలో 24,25,204 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ఇందుకోసం రూ.5,584 కోట్లు చెల్లించారు. ఇంటి నుంచి మిల్లుకు ధాన్యం చేరిన గంటల వ్యవధిలోనే డబ్బు పడిపోతుండటంతో రైతులు కూడా దళారులను కాదని ప్రభుత్వానికే నేరుగా విక్రయిస్తున్నారు. అయితే కొంతమంది మిల్లర్లు తమ మాయాజాలంతో ధాన్యం డబ్బును కొట్టేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.గంటల వ్యవధిలో డబ్బు వచ్చిపడుతుండటంతో చాలా మంది మిల్లర్లు కొద్దిమంది దళారులతో కుమ్మక్కై ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారు. ధాన్యం సేకరించకుండానే రైతుల పేర్లను నమోదు చేస్తూ వారి నుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు లెక్కలు చూపుతూ ప్రభుత్వం నుంచి డబ్బు కొట్టేస్తున్నారు. ఈ డబ్బుతో పక్క రాష్ట్రాల నుంచి ధాన్యం కొంటూ ప్రభుత్వానికి లెవీ ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ముఖ్యంగా ఉత్తరాంధ్రలో ఎక్కువగా ఈ దందా కనిపిస్తోంది.ఉత్తరాంధ్రలోని మూడు ఉమ్మడి జిల్లాలకు ఒడిశాతో సరిహద్దు ఉంది. ఈ మూడు జిల్లా లకు చెందిన చాలా రైసుమిల్లులు రాజకీయ నాయకుల చేతిలో ఉన్నాయి. వీరు తమ పలుకుబడితో ధాన్యం సేకరించకుండానే రైతుల నుంచి తమ మిల్లుకు ధాన్యం వచ్చాయని తప్పుడు లెక్కలు చూపుతున్నారు. దీనివల్ల వ్యాపారులు, దళారుల అకౌం ట్లలో డబ్బు పడుతోంది. ప్రభుత్వం క్వింటాకు రూ.2360 చెల్లిస్తోంది. ధాన్యం అమ్మిన వెంటనే రూ.2300 చెల్లిస్తుంది. రూ.60 ట్రాన్స్ పోర్టు చార్జిల కింద కొద్ది రోజుల తర్వాత చెల్లిస్తారు. అయితే ఈ క్రాప్ కింద నమోదైన రైతులకే ఈ డబ్బు అందుతుంది.వాస్తవానికి రాష్ట్రంలో చాలా మంది రైతులు డి.పట్టా భూములు, కౌలుకు తీసుకున్న పొలాల్లో ధాన్యం పండిస్తున్నారు. డి.పట్టా భూములకు ఈ.క్రాప్ అమలు చేయడం లేదు. అదేవిధంగా కౌలు భూముల్లో పండించిన ధాన్యం డబ్బులు రైతు అకౌంటుకి చెల్లస్తారు. దీంతో కౌలు రైతులు భయపడి ప్రైవేటు వ్యాపారులకు ధాన్యం విక్రయిస్తున్నారు. ఇలా లక్షల మంది రైతులు తప్పనిసరిగా ప్రైవేటు వ్యాపారులు, దళారులు, మిల్లర్లనే ఆశ్రయించాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఇది మిల్లర్లకు వరంగా మారుతోంది. ప్రతి ఏడాది మిల్లర్లు ఎంత మొత్తం లెవీ ఇచ్చేది ప్రభుత్వంతో ముందుగా ఒప్పందం చేసుకుంటారు.ఆ మేరకు ప్రభుత్వం రైతుల నుంచి చెల్లించిన ధాన్యంతోపాటు తరలిస్తారు.

## వేగంగా వెళ్తున్న కారు బానెట్‌పై బాలుడు.. తర్వాత ఏం జరిగిందంటే?



**జైపూర్:** వేగంగా వెళ్తున్న కారు బానెట్‌పై బాలుడు కూర్చొన్నాడు. ఇన్‌స్టాగ్రామ్ రీల్ కోసం వీడియో తీశారు. ఆ చిన్నారికి ప్రమాదం కలిగేలా వ్యవహరించిన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. స్పందించిన పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రాజస్థాన్‌లోని ఝులావర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. జాతీయ రహదారి 52లోని గుర్జార్ కా ధాబా ప్రాంతంలో ఒక కారు వేగంగా వెళ్తున్నది. కారు ముందున్న బానెట్‌పై పదేళ్ల వయస్సున్న బాలుడు కూర్చొన్నాడు. ఇన్‌స్టాగ్రామ్ రీల్ కోసం వీడియో తీశారు.కాగా, మరో కారులో ప్రయాణించిన వ్యక్తి దీనిని రికార్డ్ చేశాడు. ఈ నేపథ్యంలో ఆ బాలుడికి ప్రమాదం కలిగించేలా ఉన్న రీల్ స్టంట్ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీనిపై నెటిజన్లు తీవ్రంగా మండిపడ్డారు. దీంతో ఝులావర్ పోలీసులు స్పందించారు. సుమోటోగా కేసు నమోదు చేశారు. కారు నంబర్ ప్లేట్ ఆధారంగా యజమానిని గుర్తించి దిగారు.

# ఓయో బుకింగ్స్ లోనే కాదు.. కండోమ్ ఆర్డర్స్ లోనూ హైదరాబాద్ టాప్!

**హైదరాబాద్:**ఈ క్రమంలో ఈ ఏడాది హైదరాబాద్ లో డెలివరీ చేసిన వస్తువుల వివరాలు వెల్లడిస్తూ స్విగ్గీ ఇన్ స్టా మార్ట్ ఓ ప్రకటన విడుదల చేసింది.

గత ఏడాది డిసెంబర్ 30, 31 తేదీల్లో ఏకంగా 2.3 లక్షల ఓయో రూమ్స్ బుక్ అయ్యాయని.. అందులో హైదరాబాద్ వాటా పీక్స్ అని.. గత ఏడాదితో పోలిస్తే ఈ రూమ్ బుకింగ్స్ 37 శాతం పెరిగాయని 2024 జనవరిలో నివేదికలు తెరపైకి వచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఈ ఏడాది హైదరాబాద్ లో డెలివరీ చేసిన వస్తువుల వివరాలు వెల్లడిస్తూ స్విగ్గీ ఇన్ స్టా మార్ట్ ఓ ప్రకటన విడుదల చేసింది.

అవును... ప్రస్తుతం మెట్రోపాలిటన్ సిటీల నుంచి గ్రామస్థాయి వరకూ ఆన్ లైన్ మార్కెట్ స్థాయి విపరీతంగా పెరిగిందని అంటున్నారు. కురగాయల నుంచి టీవీలు, ఫ్రిడ్జ్ ల వరకూ అన్నీ ఆన్ లైన్ లోనే ఆర్డర్ వేస్తున్నారు. పని ఒత్తిడి, ట్రాఫిక్ సమస్యలు మొదలైన కారణాలతో బయటకు వెళ్లలేని వారికి ఆన్ లైన్ షాపింగ్ బెస్ట్ ఆప్షన్ గా మారిందని అంటున్నారు. ఈ నేపథ్యంలో హైదరబాద్ లో స్విగ్గీ రికార్డ్ స్థాయిలో డెలివరీలు చేసినట్లు చెబుతున్నారు. ఇందులో భాగంగా... హైదరాబాద్




లో ఈ ఏడాది డెలివరీ చేసిన వస్తువుల వివరాలు వెల్లడిస్తూ కంపెనీ ఓ ప్రకటన విడుదల చేసింది. ఇందులో భాగంగా.. పలు వస్తువులు సరికొత్త రికార్డులు సృష్టిస్తూ ఆర్డర్స్ వచ్చినట్లు కంపెనీ పేర్కొంది.

వీటిలో వెజిటబుల్స్, ఐస్ క్రీమ్స్, చిప్స్, మ్యాగీ, పాల ప్యాకెట్లతో పాటు కండోమ్స్ ఎక్కువగా ఆర్డర్స్ వచ్చినట్లు పేర్కొంది. ఈ సందర్భంగా... 2024లో గరిష్టంగా సుమారు 2 కోట్ల చిప్స్ ప్యాకెట్ల ఆర్డర్లు చేసినట్లు కంపెనీ తెలిపింది. ఇదే సమయంలో... 19 లక్షలకు పైగా పాల ప్యాకెట్లకు సంబంధించిన ఆర్డర్స్ వచ్చినట్లు వెల్లడించింది. అదే విధంగా.. బ్రెడ్స్, ఎగ్స్ కోసం సుమారు రూ.1.54 కోట్ల విలువైన ఆర్డర్స్ స్వీకరించినట్లు చెప్పిన కంపెనీ.. లోదుస్తుల కోసం 18,000 ఆర్డలు వచ్చినట్లు తెలిపింది. ఇదే సమయంలో.. సుమారు కండోమ్స్ కోసం సుమారు 2 లక్షల ఆర్డర్లను స్విగ్గీ తీసుకున్నట్లు కంపెనీ వెల్లడించింది. ఇదే ఫ్లో కంటిన్యూ చేస్తూ అన్నట్లు మ్యాగీ ప్యాకెట్లకు సంబంధించిన ఆర్డర్లు 25 లక్షలు వచ్చినట్లు తెలిపారు. ఇక టూత్ బ్రష్ లు, ఐస్ క్రీమ్ లు, బ్యూటీ ప్రొడక్ట్స్ విషయంలోనూ హైదరాబాదీలు భారీ సంఖ్యలో ఆర్డర్స్ ఇచ్చినట్లు చెబుతున్నారు. ఇందులో భాగంగా... రూ.2.3 కోట్లకు పైగా టూత్ బ్రష్ ల కోసం ఖర్చు చేయగా.. హైదరాబాదీలు ఐస్ క్రీమ్ ల కే సుమారు రూ.31 కోట్లు ఖర్చు పెట్టారని అంటున్నారు. ఇక ప్రధానంగా... రూ.15 కోట్ల విలువ చేసే బ్యూటీ ప్రోడక్ట్స్ కొనుగోలు చేసినట్లు కంపెనీ పేర్కొనగా.. హైదరాబాదీలు ఆర్డర్ చేసిన కూరగాయల్లో టమోటాలు, ఉల్లిపాయలు, కొత్తిమీర, పచ్చిమిర్చి ఉన్నట్లు తెలిపింది.

# ఒక్కడే.. ఏడాదిలో 1377 రెస్టారెంట్లలో ఆర్డర్ పెట్టాడట

**హైదరాబాద్:**ఏడాది చివరకు వచ్చేసింది. మరో మూడు రోజుల తర్వాత కొత్త సంవత్సరం వచ్చేయనుంది. దీంతో.. ఈ ఏడాది మొత్తం జరిగిన విశేషాలతో పలు సంస్థలు వార్షిక భేటీలు నిర్వహిస్తున్నాయి. ఇప్పుడు చెప్పేది ఆ కోవలోకే వస్తుంది. ప్రముఖ ఫుడ్ డెలివరీ యాప్ జొమాటో తన వార్షిక రిపోర్టును విడుదల చేసింది. అందులో ఇద్దరు కస్టమర్ల గురించి ప్రత్యేకంగా ప్రస్తావించింది. దీనికి కారణం.. వారిద్దరు రోటీన్ కు భిన్నంగా ఆర్డర్లు ఇవ్వటమే. వీరిద్దరి గురించి తెలిసిన తర్వాత మాత్రం.. ఆశ్చర్యంతో అవాక్కు అవ్వాల్సిందే. అంత భిన్నంగా వీరి ఆర్డర్లు ఉండటమే దీనికి కారణం. ఒక వ్యక్తి ఏడాది మొత్తంలో 1377 వేర్వేరు రెస్టారెంట్లలో ఫుడ్ ను ఆర్డర్ చేశాడట. అంటే.. రోజుకు నాలుగు వేర్వేరు రెస్టారెంట్లలో ఫుడ్ ను ట్రై చేసినట్లుగా చెప్పాలి. ఈ ఫుడీ ఎక్కడి వాడు? అన్న విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. రైళ్లలో ఫుడ్ డెలివరీకి సంబంధించి జొమాటో - ఐఆర్ సీటీసీ మధ్య కుదిరిన ఒప్పందం తెలిసిందే. ఈ సదుపాయాన్ని ఉపయోగించుకున్న ఒకరు చేసిన భారీ ఆర్డర్ ను తన వార్షిక నివేదికలో ప్రత్యేకంగా ప్రస్తావించింది. అందులో ఒక వ్యక్తి మంచూరియా కాంబో ప్లేట్స్ ఆర్డర్ పెట్టాడట. అదెంత భారీ అంటే.. తాను ప్రయాణిస్తున్న మొత్తం బోగీకి పంచి పెట్టాడట. అయితే.. ఆ వ్యక్తి ఎవరు? ఏ తేదీన ఆర్డర్ బుక్ చేశాడు? ఎక్కడ ఈ ఆర్డర్ బుక్ చేశాడు? అన్న వివరాల్ని వెల్లడించలేదు. జొమాటో కు చెందిన క్విక్ కామర్స్ విభాగమైన బ్లింకిట్ కు సంబంధించిన డేటాను తన వార్షిక రిపోర్టులో పొందుపరుస్తూ విడుదల చేశారు. బ్లింకిట్ ద్వారా దేశ వ్యాప్తంగా 1.7 లక్షల మ్యాగీ పాకెట్లను డెలివరీ చేశామని.. ఏకంగా కోటి కోకాకోలా బాటిల్స్ ను డెలివరీ చేసినట్లుగా పేర్కొంది.

అంతేకాదు.. ఒక వ్యక్తి ఏడాది మొత్తంలో 1203 స్ప్రైట్ బాటిళ్లనను ఆర్డర్ పెట్టినట్లుగా పేర్కొంది. ఇక.. ఫాదర్స్ డే రోజున అత్యధికంగా టేబుళ్లు బుక్ అయినట్లుగా జొమాటో తెలిపింది. అత్యధికంగా 1.25 కోట్ల టేబుళ్లు బుక్ అయ్యాయని.. ఆ రోజును కుటుంబ సమేతంగా గడిపేందుకు 84,866 రిజర్వేషన్లు బుక్ చేసినట్లుగా పేర్కొంది. అత్యధికంగా బెంగళూరుకు చెందిన ఒక వ్యక్తి గార్డెన్ సిటీలోని ఒక రెస్టారెంట్ కు వెళ్లి ఏకంగా రూ.5.13 లక్షల బిల్ చెల్లించినట్లుగా జొమాటో తెలిపింది. డైనింగ్ సేవల్లో సింగిల్ బిల్ ఇంత భారీగా ఉండటం ఇదే తొలిసారిగా తన నివేదికలో వెల్లడించింది.

# 10 లక్షల వీసాలు.. అమెరికా కాన్సులేట్ సరికొత్త రికార్డు

**హైదరాబాద్:**గత ఏడాది మాదిరి ఈ ఏడాది కూడా పది లక్షల వీసాల జారీలో అమెరికా కొత్త రికార్డును క్రియేట్ చేసింది. వరుసగా రెండో ఏడాది ఇదే తీరును ప్రదర్శించింది. భారతీయులకు రికార్డు స్థాయిలో 10 లక్షలకు పైగా వలసేతర వీసాలను మంజూరు చేసినట్లుగా పేర్కొంది. నాన్ ఇమిగ్రెంట్ వీసాల జారీ విషయంలో అమెరికా కమిట్ మెంట్ తో పని చేస్తున్నట్లుగా వెల్లడించింది. ఈ ఏడాది జారీ చేసిన అమెరికా వీసాల్లో రికార్డు స్థాయిలో టూరిస్టు వీసాలు ఉన్నట్లుగా వెల్లడించింది. విద్య.. వ్యాపారం.. పర్యాటకంకోసం అమెరికాకు వచ్చే భారతీయుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోందని పేర్కొన్న కాన్సులేట్.. గడిచిన నాలుగేళ్లలో దాదాపు ఐదు రెట్లు పెరిగినట్లుగా వెల్లడించింది. ఈ ఏడాది జనవరి నుంచి నవంబరు వరకు దాదాపు 20 లక్షల మంది భారతీయులు అమెరికా ప్రయాణాలు చేశారని.. 2023తో పోలిస్తే ఇది 26 శాతం ఎక్కువగా పేర్కొంది. అంతేకాదు మరో 50 లక్షల మంది యూఎస్ ను సందర్శించేందుకు వలసేతర వీసాలు పొంది ఉన్నట్లుగా చెప్పింది. రోజూ వేల సంఖ్యలో కొత్త వీసాలు జారీ అవుతున్నాయని.. ఈ ఏడాది అమెరికాలోనే హెచ్ 1 బీ వీసాలు రెన్యువల్ చేసే ప్రయోగాత్మక కార్యక్రమాన్ని డిపార్టుమెంట్ ఆఫ్ స్టేట్ విజయవంతంగా అమలు చేసినట్లుగా వెల్లడించింది. ఇక.. అమెరికాలో నివసిస్తూ.. భారత్ కు వచ్చిన భారత అమెరికన్ పౌరుల్లో 24 వేల మందికి పైనే వీసాలు జారీ చేసినట్లుగా వెల్లడించింది.

ప్రతి వారం ఇంటర్వ్యూ మినహాయింపు ఉన్న వేల కొద్దీ వలసేతర వీసాల దరఖాస్తుల్ని ప్రాసెస్ చేసిన కారణంగా తమ వీసాల్ని గతం కంటే వేగంగా.. సలువుగా రెన్యువల్ చేసుకున్నట్లుగా వెల్లడించింది. ఈ ఏడాది విద్యార్థి వీసాలు పెద్ద ఎత్తున పొందినట్లుగా వెల్లడించింది. 2008-




09 అకడమిక్ ఇయర్ తర్వాత అమెరికాకు అంతర్జాతీయ విద్యార్థుల్ని ఎక్కువగా పంపే దేశంగా భారత్ నిలిచింది. దాదాపు 3.31 లక్షల మంది భారతీయులు అమెరికాలో చదువుతున్నారు. అమెరికాలో భారత గ్రాడ్యుయేట్ విద్యార్థుల సంఖ్య 19 శాతం పెరిగింది.

# ఈ ఏడాదిలో ఇప్పటివరకు ఏపీ కూటమి సర్కారు చేసిన అప్పు లెక్క!

**హైదరాబాద్:**సార్వత్రిక ఎన్నికల తర్వాత ఏపీలో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నేతృత్వంలోని కూటమి సర్కారు చేస్తున్న అప్పుల లెక్క అంతకంతకూ ఎక్కువ అవుతోంది. అప్పులు చేయకుండా పాలనా రథాన్ని నడిపించటం ఇప్పుడున్న పరిస్థితుల్లో సాధ్యమయ్యే పని కాదు. కాకుంటే.. తాను అధికారంలోకి వస్తే సంపదను అదే పనిగా క్రియేట్ చేస్తానన్న చంద్రబాబు మాటలకు భిన్నంగా ఈ ఏడాది సాగింది. అధికారంలోకి వచ్చిన తర్వాత నుంచి ఇప్పటివరకు (సుమారు ఆర్నెల్ల వ్యవధిలో) చేసిన అప్పులు అంతకంతకూ ఎక్కువ అవుతున్నాయి. ఆర్నెల్ల వ్యవధిలో చంద్రబాబు సర్కారు చేసిన అప్పులు రికార్డుగా మారుతున్నట్లుగా చెబుతున్నారు. బడ్జెటరీ అప్పులు రూ.74,872కు చేరుకున్నట్లుగా చెబుతున్నారు. రిజర్వు బ్యాంక్ సెక్యూరిటీస్ వేలం ద్వారా తాజాగా మరో రూ.5 వేల కోట్లు అప్పు చేయటానికి రెఢీ అవుతున్నారు. అధికారంలోకి వచ్చింది మొదలు అప్పుల మీదనే ఫోకస్ చేశారన్న విమర్శను ఎదుర్కొంటున్నారు.

## మన్మోహన్ సింగ్ అంతిమయాత్ర ప్రారంభం



**హైదరాబాద్:**మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంతిమయాత్ర ప్రారంభమైంది. ఢిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయం నుంచి ఈ యాత్ర మొదలైంది. నిగంబోథ్ ఘాట్ వరకూ యాత్ర కొనసాగనుంది. ఉదయం 11.45 గంటలకు అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. మన్మోహన్ సింగ్ గురువారం సాయంత్రం కన్నుమూసిన విషయం తెలిసిందే. శుక్రవారం ఆయన నివాసంలో మాజీ ప్రధానికి పలువురు రాజకీయ ప్రముఖులు నివాళులర్పించారు. ఇక ఇవాళ ఉదయం ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి మన్మోహన్ భౌతికకాయాన్ని తీసుకొచ్చారు. పార్టీ నేతలు, కార్యకర్తలు అక్కడ నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సహా పలువురు నేతలు మన్మోహన్ పార్థివదేహం వద్ద అంజలి ఘటించారు.

## గోవిందుడి చెంత కొనసాగుతున్న భక్తుల రద్దీ




**తిరుమల :** తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న భక్తులతో 29 కంపార్టుమెంట్లు నిండిపోయాయి. టోకెన్లు లేని భక్తులకు 20 గంటల్లో స్వామివారి సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 66,715, మంది భక్తులు దర్శించుకోగా 24,503 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 4.06 కోట్లు ఆదాయం వచ్చిందని వెల్లడించారు. డిసెంబర్ 30 నుంచి అధ్యయ నోత్సవాలుతిరుమల శ్రీవారికి ఏడాది పూర్తి నిర్వహించే 450 పై చిలుకు ఉత్సవాలలో 25 రోజుల అత్యంత సుదీర్ఘమైన అధ్యయనోత్సవాలు ఈ ఏడాది డిసెంబరు 30 నుంచి జనవరి 23వ తేదీ వరకు తిరుమల ఆలయంలో ఘనంగా నిర్వహించనున్నారు. ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశికి 11 రోజులు ముందుగా శ్రీవారి సన్నిధిలో దివ్యప్రబంధ పాసుర పారాయణంగా పిలిచే ఈ అధ్యయనోత్సవాలు ప్రారంభమవుతాయి.

## పవన్ కల్యాణ్ పర్యటనలో నకిలీ ఐపీఎస్ అధికారి.. ప్రభుత్వం సీరియస్



**అమరావతి :** ఏపీ డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇటీవల పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు, మక్కువ మండలంలో పర్యటన సందర్భంగా నకిలీ ఐపీఎస్ పాల్గొనడం చర్చాంశనీయంగా మారింది. ఈ ఘటనపై ఏపీ ప్రభుత్వం సీరియస్‌గా దృష్టిని సారించి విచారణకు ఆదేశాలు జారీ చేసింది. విజయనగరం జిల్లా గరివిడికి చెందిన మాజీ సైనికుడు బలివాడ సూర్యప్రకాష్ నకిలీ ఐపీఎస్ అధికారి అవతారం ఎత్తి పవన్ కల్యాణ్ పర్యటనలో బందోబస్తులో పాల్గొన్నాడు. ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో హోం మంత్రి వంగలపూడి అనిత స్పందించారు. వై కేటగిరి భద్రతలో ఉన్న పవన్ కల్యాణ్‌కు భద్రత లోపంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ విచారణకు ఆదేశించారు. పవన్ కల్యాణ్ భద్రతలో జరుగుతున్న లోపాలపై దర్యాప్తు చేసి , కఠిన చర్యలు తీసుకుంటామని అనిత తెలిపారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. కాగా హోంమంత్రి ఆదేశాలతో పోలీసులు నకిలీ ఐపీఎస్‌ను పట్టుకోవడానికి గాలింపు చర్యలు మొదలు పెట్టారు.

## మన్మోహన్ సింగ్ అంత్యక్రియలపై రాజకీయాలొద్దు : మాయావతి




**హైదరాబాద్:**మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్య క్రియలు, స్మారకంపై రాజకీయాలు చేయడాన్ని బీఎస్పీ చీఫ్ మాయావతి తీవ్రంగా ఖండించారు. మన్మోహన్ సింగ్ కుటుంబం, సిక్కు మతం యొక్క సెంటిమెంట్స్‌ను కేంద్ర సర్కారు గౌరవించాలని ఆమె హితవుపలికారు. మన్మోహన్ సింగ్ కుటుంబం ఎక్కడైతే ఆయన స్మారకాన్ని నిర్మించాలని కోరుతున్నదో అక్కడే నిర్మించాలని సూచించారు. ఈ విషయంలో ఎవరికీ రాజకీయాలు చేసే హక్కు లేదని, కేంద్ర ప్రభుత్వం మన్మోహన్ సింగ్ కుటుంబం కోరిన చోటనే ఆయన స్మారకాన్ని నిర్మించాలని మాయ డిమాండ్ చేశారు. మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు జరిగిన చోటనే ఆయన స్మారకాన్ని నిర్మించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుండగా.. అక్కడ కుదరదని ఆయన స్మారకాన్ని ఎక్కడ నిర్మించాలనేది త్వరలో నిర్ణయిస్తామని కేంద్రం చెబుతోంది. ఈ నేపథ్యంలో మాయావతి తాజా వ్యాఖ్యలు చేశారు.

## ఎయిర్‌పోర్ట్‌పై ఇజ్రాయెల్ బాంబు దాడులు.. త్రుటిలో ప్రాణాపాయం నుంచి బయటపడ్డ డబ్ల్యూహెచ్‌వో చీఫ్



**హైదరాబాద్:**ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధానోమ్ త్రుటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. యెమెన్ సనా అంతర్జాతీయ విమానాశ్రయంలో విమానం ఎక్కేందుకు వేచి ఉండగా వైమానిక బాంబు దాడి జరిగింది ఈ ఘటనలో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. ఆ సమయంలో విమానాశ్రయంలో ఉన్న టెడ్రోస్ ప్రాణాలతో బయటపడ్డారు. కాగా, ఖైదీల విడుదలపై చర్చలు, యెమెన్‌లో ఆరోగ్యం, మానవతా పరిస్థితులను అంచనా వేసేందుకు టెడ్రోస్ ఐక్యరాజ్యసమితికి చెందిన ఉద్యోగులతో కలిసి అక్కడికి వెళ్లారు. చర్చల అనంతరం తిరుగు ప్రయాణంలో విమానం కోసం సనా అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆ సమయంలో విమానాశ్రయంపై ఇజ్రాయెల్ వైమానికి బాంబు దాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. అదృష్టవశాత్తూ టెడ్రోస్ ప్రాణాలతో బయటపడ్డారు. ఖండించింది.

## ఈ నెల 30న ప్రత్యేకంగా సమావేశం కానున్న తెలంగాణ అసెంబ్లీ



**హైదరాబాద్:**తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఈ నెల 30వ తేదీన జరగనుంది. సోమవారం ఉదయం 10 గంటలకు సభ ప్రారంభం కానుంది. సం తాప దినాల్లో భాగంగా మాజీ ప్రధాని మన్మో హన్ సింగ్‌కు శాసన సభ నివాళులర్పించనుంది. భారత మాజీ ప్రధాని, ఆర్థికవేత్త మన్మో హన్ సింగ్(92) గురువారం రాత్రి కన్నుమూశారు. గత కొన్నాళ్లుగా వృద్ధాప్య సంబ ంధ సమస్యలతో బాధపడుతున్న ఆయన గురువారం రాత్రి స్పృహ కోల్పోవడంతో కుటుంబసభ్యులు దవాఖానకు తరలించారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI, MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail medaktoday89@gmail.com-cll, 9948265095-9494117870..Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO, TELTEL 2023 ,88524, medaktoday89@gmail.com 9948265095..